సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 29 మే 2024 | పేజీలు 10

# ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేలా అపార నటన, రాజకీయ పటిమ చూపిన నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడు.
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటిల సురేంద్ర కుమార్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేలా అపార నటన, రాజకీయ పటిమ చూపిన నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటిల సురేంద్ర కుమార్ పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు నగరంలోని స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయంలో చిత్తూరు టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు సి.ఆర్ రాజన్ నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలను చిత్తూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ఆశయ సాధన కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని, అగ్రవర్ణాల దాస్టికంలో చితికి పోతున్న బలహీన వర్గాలకు అండగా ఉండాలని ఉద్దేశంతో సామాజికంగా రాజకీయంగా వెనుకబడిన తరగతులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. మహిళలకు ఆస్తిలో హక్కును కల్పించిన ఏకైక ఘనత కూడా నందమూరి తారక రామారావుకు

మిగతా 2లో


తిరుచానూరు సర్పంచ్ అవినీతి ఆగడాలకు
హద్దులు లేవా..?

# ఓట్ల లెక్కింపుపై అవగాహన అవసరం

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షణ్మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఓట్ల లెక్కింపులో ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా సమిష్టిగా బాధ్యతతో పనిచేసి విజయ వంతం చేద్దామని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్. షణ్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లాపరిషత్ సమావేశపు మందిరంలో సార్వత్రిక ఎన్నికలు 2024లో భాగంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియపై పర్యవేక్షకులు, కౌంటింగ్ సహాయకులు, సూక్ష్మ పరిశీలకులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్‌తో పాటు జిల్లా సంయుక్త కలెక్టర్ 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఎస్.షణ్మోహన్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి జూన్ 4న ఓట్లలెక్కింపు ప్రక్రియ ఎస్.వి.సెట్ నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 13న జరిగిన ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లాలో విజయవంతం చేయడంలో అందరిసమష్టి కృషి ఉందని ఈ సందర్భంగా అందరినీ అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఓట్ల లెక్కింపు ప్రక్రియను కూడా విజయవంతం చేద్దామన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే కౌంటింగ్ పర్యవేక్షకులు, కౌంటింగ్ సహాయకులు, సూక్ష్మ పరిశీలకులు ఈ అంశంపై పూర్తి అవగాహన పొందాలన్నారు. తద్వారా సజావుగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ ను పూర్తి చేయవచ్చునని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ఉన్న హ్యాండ్ బుక్ ను క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకోవాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది సానుకూల ధృక్పథంతో పని చేస్తూ ప్రశాంతంగా వారి విధులను నిర్వర్తించాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది కౌంటింగ్ రోజున నిర్దేశించిన సమయం లోపు రిపోర్ట్ చేయవలసిఉంటుందన్నారు. కౌంటింగ్ హాల్‌లోకి ఫోన్‌ల అనుమతి లేదని తెలిపారు. ఓట్ల లెక్కింపు ఉ.8.00 గంటలకు

మిగతా 2లో

## కౌంటింగ్ ఏజెంట్ల అభ్యర్థుల సమక్షంలో ఓట్ల లెక్కింపు



2లో

# తిరుచానూరు పంచాయతీ ఆడిట్ జరిగేనా..?

- జమాబంధీ లెక్కలు తేలేనా...?
- అవినీతికి అక్రమాలకు కేరాఫ్‌గా మారిన తిరుచానూరు మేజర్ పంచాయతీ
- ఇష్టారాజ్యంగా కొత్త, పాత ఈఓలు
- బిల్ కలెక్టర్‌తో కుమ్మక్కై సర్పంచ్, అతని అనుచరులు నిధులు మళ్లింపు
- నిత్యం ఈఓల బదిలీలు... బిల్ కలెక్టర్ అంతా తానై
- పంచాయతీ లెక్కలు తేల్చడంలో గత, నేటి ఈఓలు, పంచాయతీ అధికారులు విఫలం
- నిద్రావస్తలో పంచాయతీ ఉన్నతాధికారులు
- కలెక్టర్ స్పందించి తిరుచానూరు మేజర్ పంచాయతీలో జరిగిన, జరుగుతున్న అవినీతిపై చర్యలు తీసుకోవాలని బాధిత, స్థానిక ప్రజల విజ్ఞప్తి
- ఆ దిశగా కలెక్టర్ పంచాయితీ ఆడిట్ జరిగే విధంగా చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం

**అమరావతి మేజర్‌న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న తర్వాత శ్రీవారి భక్తులు తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ. ఇలాంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో తిరుచానూరు పంచాయతీ సర్పంచ్, ఆయన అనుచరుల ఆగడాలకు హద్దు పద్దు లేకుండా పోతుంది. దీంతో సర్పంచ్ అతని అనుచరులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ ఇటు శ్రీవారి భక్తులను, అటు పంచాయతీ ప్రజలను ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తున్నారు. ఒకపక్క సర్పంచ్‌తో పాటు అతని అనుచరులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ కోట్ల రూపాయలు సంపాదించుకొని లగ్జరీ జీవితాన్ని అనుభవిస్తున్నారు. అంతేకాకుండా అడ్డొచ్చిన వారిపై దాడులు దౌర్జన్యాలకు దిగుతూ వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇలా జరుగుతున్న అనేక సంఘటనలపై ఇటు అధికారులు గానీ ఉన్నతాధికారులు గాని అటు రాజకీయ నాయకులు గాని నోరు మెదపక పోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది. వీరి వెనుక పెద్దలహస్తం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. బాధిత శ్రీవారి స్థానిక పంచాయతీ ప్రజలు తెలిపిన సమాచారం మేరకు వివరాల్లోకి వెళితే... తిరుపతి రూరల్ మండల పరిధిలో తిరుచానూరు అనేది మేజర్ పంచాయతీ. ఈ మేజర్ పంచాయతీలో నిత్యం ఎక్కడో ఒక దగ్గర పనులు జరుగుతూనే ఉంటాయి. ఈ నేపథ్యంలో పంచాయతీలో జరుగుతున్న అవినీతి అక్రమాలు అన్ని ఇన్ని కావు అని చెప్పవచ్చు. సర్పంచ్ అతని అనుచరులు ఇష్టారాజ్యంగా పంచాయతీ నిధులను స్వాహాచేస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. అసలుపంచాయతీకి ఎంత ఆదాయం వస్తోంది.. ఎంత ఖర్చు అవుతుంది. అనేది కూడా నేటికీ ఎవరికి తెలియ రావడం లేదు. అసలు పంచాయతీకి లాభం వస్తుందా...? నష్టం వస్తుందా...? అనేది కూడా ప్రశ్నగానే మిగులుతోంది. అసలు పంచాయతీ జమాబంది లెక్కలుచూసే నాథుడే కరువయ్యాడు. ఇంతవరకు పంచాయతీ లెక్కలకు సంబంధించి ఆడిట్ జరగలేదంటే ఇక పంచాయతీలో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. దీని కంతటి కారణం మొదటగా పంచా యతీకి సంబంధించిన పాత, కొత్త ఈఓలు అని అందరి నోట వినిపిస్తు న్న మాటలు. అంతేకాకుండా వీరికి ప్రధానంగా బిల్ కలెక్టర్ సహాయ సహకారాలు అందజేస్తున్న నేపథ్యంలో పంచాయతీ సర్పంచ్ అతని

మిగతా 2లో



# ఓట్ల లెక్కింపు ప్రక్రియపై పూర్తి అవగాహన అవసరం

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రతి ఆర్ఓ వారి నియోజక వర్గపు ఓట్ల లెక్కింపుకు సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి జూన్ 3న పరిశీలకుల సమక్షం లో రెండవ విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, కౌంటింగ్ రోజున కౌంటింగ్ విధులకు సంబంధించి 3 వ ర్యాండమైజేషన్ ఉదయం పరిశీలకుల సమక్షంలో జరిగిన అనంతరం కౌంటింగ్ విధులను కేటాయించడం జరుగుతుందన్నారు. ఎస్.వి.సెట్ నందు చిత్తూరు ఎస్ సి పార్లమెంటు నియోజక వర్గంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలకు విడివిడిగా ఓట్ల లెక్కింపు చేయడం జరుగుతుందని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి 14 టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా నియోజక వర్గంలో పోలైన ఓట్ల సంఖ్యను బట్టి 17 నుండి 21 రౌండ్ల వరకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ప్రతి టేబుల్‌కు పర్యవేక్షకులు, సహాయకులు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని తెలిపారు. ఓట్ల లెక్కింపు నిమిత్తం 318 మంది పర్యవేక్షకులు, 383 మంది సహాయకులు, 360 మంది సూక్ష్మ పరిశీలకులను నియమకం కాబడ్డారని, రిజర్వు సిబ్బందితో కలిపి 1088 మంది కలరన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియలో ఏఆర్ఓలు కూడా ఉంటారన్నారు. కౌంటింగ్ అధికారులు, సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లకు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు ఉండాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో ఈవిఎంలలో ఏదైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే భెల్ ఇంజనీర్ల దృష్టికి తీసుకురావాలన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు సంబంధించి ఎన్నికల సంఘం తాజా ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఈవిఎంల ఓట్ల లెక్కింపులో ఏజెంట్లు ఎటువంటి సందేహాలు వ్యక్తం చేసినా రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకువెళ్లాలని, ఎటువంటి కంగారుపడకుండా ప్రశాంతంగా ఎన్నికల నియమ నిబంధనల మేరకు ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ప్రతి అంశాన్ని కూలంకుషంగా వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపిన విశ్రాంత జెసి మాస్టర్ ట్రైనర్ విఆర్ చంద్రమౌళి, ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్ఓ బి. పుల్లయ్య, పుంగనూరు, నగరి, జి.డి నెల్లూరు, పూతలపట్టు,పలమనేరు, కుప్పం, మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి,వెంకట శివ, చిన్నయ్య, మనోజ్ రెడ్డి, శ్రీనివాసులు, ఏఆర్ఓలు, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ ప్రసన్న, ఓట్ల లెక్కింపు పర్యవేక్షకులు, సహాయకులు సూక్ష్మ పరిశీలకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తిరుచానూరు పంచాయితీ ఆడిట్ జరిగినా...?

(మొదటిపేజీ తరువాయి)

అనుచరులు పంచాయితీని వారి గుప్పెట్లో పెట్టుకున్నారంటే ఎవరు ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఏకంగా పంచాయతీకి వచ్చే ఆదాయం వనరుల ను సర్పంచ్ అతని అనుచరులు కొత్త పాత ఈవోలు, బిల్ కలెక్టర్ ప్రోత్సాహంతో సొంత లాభాలు చూసుకుంటూ పంచాయతీ నిధులను దారి మళ్లిస్తూ కోట్లు రూపాయలు గడిస్తున్నారు. ఇంత జరుగుతున్న ఇటు పంచాయతీకి సంబంధించిన అధికారులు గానీ ఉన్నతాధికారులు గాని పట్టించుకోకపోవడం అటు కన్నెత్తి చూడకపోవడంపై కూడా చూడక పోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది. అంతేకాకుండా పంచాయతీ ఉన్నతాధికారులకు కూడా సర్పంచ్ వారి అనుచరుల నుంచి ముడుపులు అందుతున్న అనడంలో ఎటువంటి అనుమానం లేదు. ఇకనైనా పంచాయితీకి సంబంధించి ఆడిట్ జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో పంచాయితీ ఆర్థిక పరిస్థితి ఏమవుతుందోనని స్థానిక, బాధిత పంచాయితీ ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినిపిస్తున్న ఆరోపణలు.

ఇకనైనా సంబంధిత పంచాయతీ అధికారులు ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తిరుచానూరు పంచాయతీలో జరుగుతున్న అవకతవకలను ఆడిట్ ద్వారా వెలికి తీసి అందుకు బాధ్యులైన పంచాయితీ అధికారులు ఉన్నతాధికారులను సర్పంచ్ పాత, ఈవో కొత్త ఈవోలపైనా అలాగే బిల్ కలెక్టర్ పై తగుచర్యలు తీసుకొని పంచాయితీని అభివృద్ధి పథంలోకి నడుపుతారని, లేనిపక్షంలో తిరుచానూరు మేజర్ పంచాయతీ అభివృద్ధి అగమ్యగోచరంగా తయారయ్యే అవకాశం ఉందని బాధిత స్థానిక పంచాయితీ ప్రజల నుంచి వినిపిస్తున్న ఆరోపణలు. ఇకనైనా దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి తిరుచానూరు పంచాయతీ పై వెంటనే ఆడిట్ నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ దిశగా కలెక్టర్ అడుగులు వేస్తారని ఆశిద్దాం.

# కార్యకర్తల సంక్షేమానికి కృషి

## ఎన్టీఆర్ జయంతి వేడుకలలో సుగుణమ్మ వెల్లడి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచే తెలుగుదేశం పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నానని తిరుపతి టిడిపి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ వెల్లడించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు ఆమె నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం భారీ కేకుని కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. సుగుణమ్మ మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమానికి ఎం.వి.ఆర్ ట్రస్టు ద్వారా కోటి రూపాయలను విరాళంగా ప్రకటిస్తున్నానన్నారు. అలానే భావితరాల భవిష్యత్తు కోసం యువతను సన్మార్గంలో నడిపించడానికి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి తద్వారా వారికి ఉపాధి అవకాశాలు, వారి ఆర్థిక అభివృద్ధి కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శ్రీధర్ వర్మ, బుల్లెట్ రమణ, ఊట్ల సురేందర్ నాయుడు, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, కార్పొరేటర్ అన్న సంధ్యా యాదవ్, దంపూరి భాస్కర్ యాదవ్, పుష్పవతి యాదవ్, అన్నా రామకృష్ణ, మహబూబ్ బాషా, ఆనంద నాయుడు, కుమారెమ్మ, సింగంశెట్టి సుబ్బరామయ్య, మునిశేఖర్ రాయల్, రుద్రకోటి సదాశివం, తిరుమల అధ్యక్షుడు రాజు యాదవ్, పాటకం వెంకటేష్, జగన్నాథం, ఆనంద్ యాదవ్, శివ షణ్ముగం, టిడిపి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ, రామ్మూర్తి రాయల్, సత్తు మధుసూదన్ యాదవ్, ముని రామయ్య, కరాటి చంద్ర, వెంకటరత్నం, రాజయ్య, అలి ఖాన్, మేడికుర్తి విశ్వనాథం, రాజారాం, వసంతమ్మ, కోనంగ శ్రీరాములు, నాగరాజు, చెంబుల హరినాథ్, సుబ్రహ్మణ్యం, గంగులయ్య, ప్రసాద్ యాదవ్, టిడిపి లీగల్ సెల్ నాయకులు వెంకటరమణ, ఎన్టీఆర్ అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

(మొదటిపేజీ తరువాయి)

చెందుతుందన్నారు. ఆ మహనీయుని బాటలో నడిచి, తెలుగుదేశం పార్టీ ఖ్యాతిని, ఎన్టిఆర్ సిద్ధాంతాలను భావితరాలకు అందించడమే తారక రాముడికి మనమిచ్చే ఘనమైన నివాళి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే మనోహర్, టిడిపి రాష్ట్ర అధికారప్రతినిధి వి.సురేంద్ర కుమార్, మాజీ మేయర్ కటారి హేమలత, టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి చంద్ర ప్రకాష్, చిత్తూరు పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, యాదవ సాధికార సమితి టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, బీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్,టిడిపి నాయకులు శేషాద్రి నాయుడు, యువరాజులు నాయుడు, విజయ్ కుమార్, ఉదయ్ కుమార్, , దళపతి, చలపతి, మైనారిటీ విభాగం నాయకులు ఫిరోజ్ ఖాన్, జాఫర్, మున్సిపల్ మాజీ కార్పొరేటర్లు కంద ప్రసాద్, రాణి, సీఎం విజయ తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏజెంట్ల అభ్యర్థుల సమక్షంలో ఓట్ల లెక్కింపు

**చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 14 టేబుల్స్ పోస్టల్ బ్యాలెట్స్ 3 టేబుల్స్**

**కౌంటింగ్ కేంద్రం లోనికి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్స్‌కు అనుమతి లేదు**

**జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఆర్ ఓ.పి.శ్రీనివాసులు**

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్‌న్యూస్:** కౌంటింగ్ ఏజెంట్ల, అభ్యర్థుల సమక్ష లో ఓట్లు లెక్కింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి. శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ జెసి సమావేశం హాల్ నందు ఏఆర్ఓ శ్రీనివాసులు రెడ్డి తో కలిసి చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి జూన్ 4న ఓట్లు లెక్కింపు కార్యక్రమానికి సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మే 13 న ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించడం జరిగిందని, అదే తరహాలో ఓట్లు లెక్కింపు కార్యక్రమాన్ని కూడా ప్రశాంతంగా విజయవంతం గా నిర్వహించడానికి కౌంటింగ్ ఏజెంట్లు అభ్యర్థులు సహకరించాలన్నారు. చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఓట్లు లెక్కింపున కు 14 టేబుల్స్‌ను పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు మూడు టేబుల్స్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి టేబుల్ కు ఒక్క ఏజెంటు చొప్పున 14 టేబుల్‌లకు 14 మంది కౌంటింగ్ ఏజెంట్లను నియమించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధుల కు సూచించారు. అభ్యర్థులు కౌంటింగ్ ఏజెంట్లు జూన్ 4న ఉదయం 6 గంటల కల్లా ఎస్‌వి సెట్ కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. 8 గంటల కల్లా పోస్టల్ బ్యాలెట్స్, ఈవీఎంల ద్వారా ఓట్లు లెక్కింపు ప్రక్రియను ప్రారంభించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రం లోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్స్‌కు అనుమతి లేదని, సెల్‌ఫోన్స్‌కు సంబంధించి గేటు వద్ద ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది కాబట్టి సెల్‌ఫోన్స్‌ను కౌంటర్‌లో పెట్టాల



న్నారు. కంట్రోల్ యూనిట్ ద్వారా ఓట్లు లెక్కింపు సంబంధించి అభ్యర్థులకు వచ్చిన ఓట్లు వివరాలను రెండుసార్లుగా తెలియజేయడంతో పాటుగా కౌంటింగ్ కేంద్రంలో డిస్ప్లే బోర్డులో కూడా రౌండ్ల వారిగా ఓట్లు వివరాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన ఏజెంట్లకు కౌంటింగ్ సంబంధించి శిక్షణ ఇవ్వుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు కౌంటింగ్ ఏజెంట్లు కు సంబంధించి ఫారం 18ను రెండు సెట్లును జూన్ 1న తహశీల్దార్ కార్యాలయంలో అందజేసిన ఎడల కౌంటింగ్ ఏజెంట్లకు ఐడి కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. 4న ఉదయం కౌంటింగ్ కేంద్రానికి వచ్చే కౌంటింగ్ ఏజెంట్లు ఫారం 18తో పాటుగా ఐడి కార్డు ను తప్పనిసరిగా తీసుకోరావాలన్నారు. ఈ సమావేశంలో రూరల్ తహశీల్దార్ షేక్ హసీనాబి, ఎస్ ఓ. సౌందర్యరాజన్, డిటి.కిరణ్, ఎలక్షన్ డిటి హిమగిరి, తెలుగుదేశం పార్టీ తరపున బి.యన్.రాజసింహులు, వైఎస్ఆర్సిపి ఉదయ్ కుమార్, అఖిల భారత జనసంఘం పార్టీ తరపున రమణా రెడ్డి, ఇండిపెండెన్స్ రియాజ్ బాషా, పురుషోత్తం, ప్రభాకర్ రెడ్డి,మోహన్ విజయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ జాతర



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండలం రాజుపల్లి గ్రామపంచాయతీ సొన్నేపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి ముత్యాలమ్మ వారి జాతర గ్రామస్తులు అతివేగంగా నిర్వహించారు. బాణాసంచా, మంగళ వాయిద్యాలు, డప్పు విన్యాసాలతో విద్యుత్ దీపాలంకరణల మధ్య గ్రామంలో ముత్యాలమ్మ వారికీ, అనుబంధ దేవతలైన బోయకొండ గంగమ్మ, నల్ల గంగమ్మలకు ప్రత్యేక పుష్పాలతో అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. ఆదివారం ముత్యాలమ్మ వారి ఉత్సవ విగ్రహం గ్రామవీధుల్లో వైభవంగా ఊరేగింపు నిర్వహించి పిండి దీపాలు అమ్మవారికి చెల్లించడం జరిగింది.

## తిరుమలలో లవ్ మీ చిత్ర కథానాయకుడు ఆశిష్ రెడ్డి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని లవ్ మీ చిత్ర కథానాయకుడు ఆశిష్ రెడ్డి దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో దిల్ రాజు కుమార్తె హర్షిత రెడ్డితో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. సెల్ఫిష్ అనే సినిమా చేస్తున్నానని సితార మూవీస్ బ్యానర్‌లో మరో సినిమా చేయనున్నట్లు తెలిపారు.



## ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ సప్లమెంట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నట్లు తెలుస్తుంది. ప్రశాంతమైన వాతావరణం వలన విద్యార్థిని, విద్యార్థులు చక్కగా పరీక్షలు రాస్తున్నట్లు అబ్జర్వర్లు తెలియజేశారు. వారుమాట్లాడుతూ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని,విద్యార్థిని, విద్యార్థులకు వసతులు కల్పించా మని తెలియజేశారు.



## అంధులకు పండ్లు, మిఠాయిలు వితరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా మంగళవారం తెలుగుదేశంపార్టీ బీసీ నాయకులు జగన్నాథం ఆధ్వర్యంలో అందులకు ఫ్రూట్స్, బిస్కెట్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ హాజరై అంధుల పాఠశాలలోని 51మంది పిల్లలకు పండ్లు, బిస్కెట్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. సుగుణమ్మ మాట్లాడుతూ అందులకు అండగా నిలుస్తూ జగన్నాథం సేవలు మరువేనివి అన్నారు. మానవత దృక్పథంతో అందులకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దంపురి భాస్కర్ యాదవ్, బుగ్గిడి గోపాల్, పాటకం వెంకటేష్, పుష్పవతి యాదవ్, ఆంబూరు సింధుజ, ఆముదాల తులసీదాస్, రామారావు, సుబ్బు, తేజశ్రీ, మురళి పాల్గొన్నారు.



## గంగమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటే గౌడ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని మొరం పంచాయతీ పరిధిలో ఉన్న నక్కపల్లి గ్రామంలో జరుగుతున్న తిరుపతి గంగమ్మను పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వెంకటే గౌడ దర్శించుకున్నారు. అనంతరం ఆయనకు పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ప్రతి ఒక్కరిని ఆప్యాయ ంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంటబాలాజీ నాయుడు, చెంగారెడ్డి, విశ్వనాథరెడ్డి, రాజారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, మల్లికా రంగనాథం, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికులకు శిక్షణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు పలమనేరు ఎంఈఓ పీ.లీలా రాణి బాలసుందరం ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న వంట కార్మికులకు మధ్యాహ్న భోజనంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో విద్యాసాగర్ హాజరైనారు. అనంతరం ఎంఈఓ లీలారాణి శిక్షణ కార్యక్రమం గురించి మాట్లాడుతూ పిల్లలు ఆసక్తిగా చదువుకోవాలంటే వారికి ఆకలి బాధ తెలియకూడదు. ఈనాటి వారి ఆరోగ్యమే రేపటి దేశానికి బలం కాబట్టి వంట వారైనా మీరు రోజువారి మెనూ ప్రకారం అనుసరిస్తూ పిల్లలకు ఆసక్తి కలిగించే విధంగా రుచి కరంగాను పౌష్టికంగాను అందించాలన్నారు. వంట వారికి వంట చేసే పోటీలు మండల స్థాయిలో పెట్టడంజరిగింది. ఈ పోటీలలో మొదటి బహుమతి జడ్పీహెచ్ఎస్ కొలమాసనపల్లెకు చెందిన మంజులరాణి, రెండవ బహుమతి జెడ్‌పిహెచ్ఎస్ ఉర్దూ పాఠశాల పలమనేరుకు చెందిన సిద్దికా, మూడవ బహుమతి గవర్నమెంట్ బాలురు పాఠశాలలో పనిచేస్తున్న స్వర్ణలత, తీసుకున్నారు. ఈకార్యక్రమంలో సిఆర్‌ఎంటిలు, డిటివోలు, పీటీఐలు హాజరాయ్యరు.

# తెలుగుజాతి కీర్తిని చాటిన మహనీయుడు ఎన్టీఆర్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నటుడుగా, రాజకీయ నాయకుడిగా, ఎనలేని సేవలు అందించి తెలుగు జాతికీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహనీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాదవ్ కొనియాడారు. ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను రేణిగుంట రోడ్డు తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు కార్యాలయంలో పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నరసింహ యాదవ్ టిడిపి నేతలు తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ, రాష్ట్ర నాయకులు శ్రీధర్ వర్మ, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, దంపురి భాస్కర్ యాదవ్, బిజీ కృష్ణయాదవ్, పుష్పవతి యాదవ్, నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ, మునస్వామియాదవ్, వుకా విజయ్ కుమార్, ఊట్లసురేంద్రనాయుడు కలసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి జయహో ఎన్టీఆర్ స్మరిస్తూ ఎన్టీఆర్‌కు నివాళులర్పించి తెలుగుదేశం జెండాను ఆవిష్కరించారు. అలాగే భారీ కేకును కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. సుమారు వెయ్యి మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్, ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, ఈతమాకుల వెంకటాద్రి యాదవ్, భరణి యాదవ్, ఆంబూరి సింధుజ, చేజర్ల మనోహర్ ఆచారి, సింగంశెట్టి సుబ్బ రామయ్య, రవినాయుడు, రామకృష్ణ రెడ్డి, చల్లా, కిరణ్ యాదవ్, బ్యాంక్ శాంతమ్మ, చింతా చెంగయ్య, రాజయ్య, వేణునాయుడు, సదాశివం, రామారావు, శ్రీరాములు, నీలావతి, మధుసూధన్, శాంబోలు హరానాథ్, జగన్నాథం, ఆముదాల తులసి దాస్, యశ్వంత్ రెడ్డి, గొల్ల రామ యాదవ్, సుబ్బు యాదవ్, శంకర్ యాదవ్, మునికృష్ణ, నాని చౌదరి, గంజి సుధాకర్ రెడ్డి, మహేష్ తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**పెనుమూరులో...**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకను మండలంలోని మఠంపల్లి,సాతంభాకం ,కలవగుంట గ్రామాలలో మాజీ ఎంపీపీ హరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆరాధ దైవం, సినీ రంగంలోకి తనదైన ముద్ర వేసుకున్న మహా నాయకుడు, నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం నందమూరి తారక రామారావుకు ఘన నివాళ్లను అర్పించి పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపిటీసీ అబ్దుల్ సలాం, యువ నాయకుడు కార్తీక్, మాజీ సర్పంచ్ ఎన్ఎస్ నాయుడు, బీసీ సెల్ మాజీ అధ్యక్షుడు గంగులపల్లి కుప్పయ్య, మండల బీసీ సెల్ నాయకులు ప్రతాప్, స్థానిక యువత పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలుగు జాతికి గర్వకారణం ఎన్టీఆర్





**రామకుప్పం, మేజర్‌న్యూస్:** టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ తెలుగు జాతికి గర్వకారణమని ఆ పార్టీ రామకుప్పం మండల అధ్యక్షుడు ఆనంద్ రెడ్డి, ప్రధానకార్యదర్శి నరసింహులు, మాజీ అధ్యక్షుడు ఆంజినేయ రెడ్డి తెలిపారు. మంగళవారం రామకుప్పం పార్టీ కార్యాలయ ఆవరణలో ఎన్టీయార్ శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీ యార్ చిత్రపటానికి పూజలు చేసి, నేతలు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం నేతలు గంట్లరెడ్డి, పద్మ నాభ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, వెంకటరమణ, అవినాష్ రెడ్డి, నరసింహులు, సజ్జల సాగర్ రెడ్డి ,సుబ్రి, నవీన్, జ్ఞాన శేఖర్ రెడ్డి, సతీష్, నరేష్,చలపతి, పాల్గొన్నారు.

**తిరుపతిలో...**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీని స్థాపించి పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అందించి ఆంధ్రుల ఆరాధ్య దైవంగా నందమూరి తారక రామారావు నిలిచారని టిడిపి నాయకులు కొనియాడారు. ఎన్టీఆర్ 101వ జయంతిని పురస్కరించుకొని పెద్ద కాపు లేఔట్‌లో మంగళవారం 11వ డివిజన్ యూనిట్ ఇంచార్జ్ కంకణాల రజనీకాంత్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ, దొడ్డారెడ్డి రామకృష్ణారెడ్డి, ఈతమాకుల హేమంత్ కుమార్ యాదవ్, జలబోతు చంద్రశేఖర్ రెడ్డి, జనార్ధన్, చింతా భరణి యాదవ్, దొండారెడ్డి ప్రకాశ్ రెడ్డి, వడ్లమూడి దినేష్, రాయపాటి రెడ్డప్ప రాఘవేంద్ర పాల్గొన్నారు.

**రామచంద్రపురంలో....**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా రామచంద్రపురం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులతో కలసి ఎన్టీఆర్ చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి కార్యాలయంలో భారీ కేకును కట్ చేసి టిడిపి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో భాగంగా మండల ప్రజలకు ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని త్రికరణ శుద్ధిగా నమ్మిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ఎన్టీఆర్ అన్ని వర్గాల ప్రజల ఆత్మబంధువు అయ్యాయన్నారు. పేదరికం లేని రాష్ట్రం కోసం, తెలుగుజాతి వైభవం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి మన నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు నీలకంఠ చౌదరి, మధుసూదన్ రెడ్డి, గిరి నాయుడు, జయ చంద్ర నాయుడు, గిరిధర్ రెడ్డి, జీవరత్నం, వెంకటేష్ రెడ్డి, కృష్ణమూర్తి శెట్టి, రవి , పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# భారీగా ఎర్రచందనం దుంగల స్వాధీనం

**- ఒకరి అరెస్టు.. వాహనం స్వాధీనం**

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** అటవీ శాఖ అధికారులు నిర్వహించిన దాడుల్లో భారీ ఎర్రచందనం దొంగలను స్వాధీనం చేసుకొని తమిళనాడుకు చెందిన ఎర్రచందనం స్మగ్లర్ను అదుపులోకి తీసుకున్నారు. డీఎఫ్ఓ చైతన్య కుమార్ రెడ్డి వివరాల తమకు అందిన రహస్య సమాచారం మేరకు తిరుపతి బెంగళూరు జాతీయ రహదారి రంగంపేట క్రాస్ వద్ద అటవీ శాఖ అధికారులు గస్తీ నిర్వహిస్తున్న సమయంలో అటువైపుగా వస్తున్న మహేంద్ర ఎక్స్ యు వాహనాన్ని ఆపడంతో ఫారెస్ట్ అధికారులను గమనించి వాహనాన్ని ఆపకుండా వేగంతో పరారయ్యేందుకు ప్రయత్నించినట్లు తెలిపారు. కొద్ది దూరం వెంబడించి అటవీ శాఖ అధికారులు వాహనాన్ని చుట్టుముట్టడంతో అందులో ఉన్న ముగ్గురు వ్యక్తుల్లో ఇద్దరు పరారు కాగా తమిళనాడు రాష్ట్రం, తిరునామలై జిల్లా, కుత్రపురై గ్రామానికి చెందిన గోవిందరాజన్ (21) సం పట్టుబడినట్లు తెలిపారు. అటవీ శాఖ అధికారులు వాహనాన్ని తనిఖీ చేయగా అందులో రెండు కోట్ల 50 లక్షలు విలువ చేసే ఎర్రచందనం దుంగలు, ఓ వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. పట్టుబడ్డ నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు పారిపోయిన మరో ఇద్దరు వ్యక్తుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఎర్రచందనం దొంగలతో సహా నిందితున్ని పట్టుకోవడంలో ఎఫ్ఆర్ఓ థామస్ డిఆర్ఓ కరణ్ సింగ్ సిబ్బంది ముఖ్య పాత్ర పోషించారని వారిని జిల్లా అటవీశాఖ అధికారి అభినందించారు. పట్టుబడ్డ నిందితుడు గోవింద రాజ్ ను రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు.

# హరహర తీర్థంలో స్వామి అమ్మవార్ల పునర్ నిర్మాణం పనులు వేగవంతం

**- దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలమైన హరహర తీర్థంలో పురాతన శివాలయాలకి నూతనంగా నిర్మించిన అమ్మవారి దేవాలయంనకు పునర్నిర్మాణం పనులను శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించినారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ పనస కోణంలో వెలిసిన హర హర తీర్థంలో శివాలయం శిథిలావస్థ చేరుకుంటే వెంటనే ఆ శివాలయాన్ని పూర్తిగా తొలగించి. పునర్నిర్మాణ పనులను చేపట్టినము. పున్న నిర్మాణ పనులను వేగవంతం చేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవంలోగా కుంభాభిషేకం నిర్వహించాలని అధికారులకు తెలిపారు. గత పాలకమండి సమావేశంలో 45 లక్షలుతో స్వామి అమ్మవాళ్ళ నూతన నిర్మాణం కు ఆమోదం తెలిపినారు.అదేవిధంగా హరహర తీర్థంలో శివాలయం కి కావాల్సిన నూతన శివలింగం, నందీశ్వరుడు విగ్రహంను వెంటనే తెప్పించి జలవాసం దానవాసంలో పెట్టవలసిందిగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అమ్మవారి ఆలయము పునర్నిర్మాణ పనులు స్లాబ్ నిర్మాణం పూర్తి చేసుకుంది. హరహర తీర్థంలో స్వామి అమ్మవార్ల నూతన ఆలయాలు త్వరలోనే మహా కుంభాభిషేకం నిర్వహిస్తామని ధర్మకర్త మండలి యొక్క ఆశయమని తెలియజేశారు. గిరిప్రదక్షిణలో దట్టమైన పచ్చదన ప్రాంతంలో హర హర తీర్థం ఉన్నది ఈ హరహర తీర్థం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందుతుంన్నారు. అదేవిధంగా ఈ హరహర తీర్థంకి వెళ్లడానికి కనీసం రోడ్డు వసతి కూడా ఉండేది కాదు. కానీ ఇప్పుడు హర హర తీర్థానికి వెళ్ళడానికి సిమెంట్ రోడ్డు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసారి వచ్చే శివరాత్రికి వచ్చే భక్తులందరూ కూడా హర హర తీర్థంకి స్వామి వారి దర్శనం భాగ్యం కలిగే విధంగా ఏర్పాటు చేస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ శాఖ అధికారులు వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ, చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, కాంట్రాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హరహర తీర్థం పనులు పరిశీలిస్తున్న దేవస్థానం చైర్మన్

# ఆకలి రహిత సమాజం సాధనకై మలబార్ చేయూత : మేయర్ డా. శిరీష

**- పేదలకు నిత్య అన్నదానం ప్రారంభం**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రపంచ హంగర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆకలి రహిత సమాజ సాధన దిశగా మలబార్ గ్రూప్ చేయూతనిచ్చేందుకు మంగళవారం పేదలకు నిత్య అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రకాశం రోడ్డులోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూం వద్ద ఏర్పాటు చేసిన నిత్య అన్నదానం వాహనాన్ని మేయర్ డాక్టర్ శిరీష జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంగా నగల వ్యాపారంతో పాటు సామాజిక సేవా దృక్పథంతో పేదల ఆకలి తీర్చేందుకు నిత్య అన్నదాన కార్యక్రమానికి మలబార్ గ్రూప్ ప్రతినిధులు శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. మరిన్ని సేవా కార్యక్రమాలతో సమాజ హితం కోసం కృషి చేయాలని కోరారు. షోరూం హెడ్ రెజీష్ మాట్లాడుతూ అకలి రహిత ప్రపంచం ద్వారా ప్రతి రోజు నిరుపేదలకు 51 వేల మంది నిరుపేదలకు పౌష్టికాహారం పంపిణీ చేసేందుకు మలబార్ గ్రూప్ అధినేతలు నిర్ణయించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తిరుపతి మలబార్ బంగారు డైమండ్స్ షోరూం ద్వారా ప్రతి రోజూ నిరుపేదలకు పౌష్టికాహారాన్ని అందించనున్నట్లు తెలిపారు. మన చుట్టూ చాలా మంది వ్యక్తులు ఆకలితో అలమటిస్తున్నారని, వారు రోజుకు కనీసం కడుపు నిండా ఒకసారి భోజనం చేయడానికి ఎంతో కష్టపడుతున్నారని తెలిపారు. ఇలాంటి వారికి ఒక్క పూట అకలి తీర్చేందుకు తాము ప్రతి రోజూ మంచి పౌష్టికాహారాన్ని వాహనం ద్వారా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నిత్య అన్నదానం కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తూ మరింత మంది ఆకలి తీర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మలబార్ షోరూం ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



నిత్య అన్నదానం వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న మేయర్ డాక్టర్ శిరీష

# షెడ్యూల్ ప్రకారం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలి : కమిషనర్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరంలోని స్థానిక బస్టాండ్లు, మార్కెట్లు, షాపింగ్ కాంప్లెక్సులు, ఇతర జన సమర్థ ప్రాంతాల్లో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య పనులను కమిషనర్ డా. జె అరుణ మంగళవారం తనిఖీ చేశారు. వర్షాకాలం నేపథ్యంలో నగరంలో మొదటి దశలో చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు కూరగాయల మార్కెట్లు, ఫిష్ మార్కెట్, స్లాటర్ హౌస్, షాపింగ్ కాంప్లెక్సులు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్, రైతు బజార్లు, పూల మార్కెట్లు, ఇతర జన సమర్థ ప్రాంతాల్లో గ్యాంగ్ వర్కుల ద్వారా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ పనులను కమిషనర్ తనిఖీ చేశారు. ఈ ప్రాంతాల్లో జరుగుతున్న గ్యాంగ్ వర్క్ లను పరిశీలించిన కమిషనర్ పాత బస్టాండ్, ఓల్డ్ మార్కెట్, ఏఎస్ఎం కాంప్లెక్స్, చేపల మార్కెట్, ఎంఎస్ఆర్ కాంప్లెక్స్ వద్ద స్థానిక దుకాణాదారులు, వర్తకులతో మాట్లాడారు. వ్యర్థాలను ఇష్టానుసారం పడేయకుండా తడి, పొడిగా వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలన్నారు. షాపింగ్ కాంప్లెక్సులను శుభ్రంగా ఉంచాలన్నారు. మొదటి దశలో చేపడుతున్న ముందస్తు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పక్కాగా చేయాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణ విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం ఉండరాదన్నారు. గ్యాంగ్ వర్క్ లను పకడ్బందీగా నిర్వహించడం ద్వారా యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన పనులు పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. పనులు చేస్తున్న కార్మికులతో మాట్లాడారు. గ్యాంగ్ వర్క్‌ల నిర్వహణపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం, నరసింహా, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.



పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న నగర పాలక సంస్థ కమిషనర్ అరుణ

# కోరిన మొక్కులను తీర్చే కల్పవల్లి మురుగానపల్లి గంగమ్మ తల్లి

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** కోరిన మొక్కులను తీర్చే కల్పవల్లి, ముగ్గురమ్మల మూలపుటమ్మ మురుగానపల్లి గంగమ్మ జాతర అత్యంత వైభవంగా మంగళవారం గుడి ధర్మకర్త బాబు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త బాబు మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన చాటింపు చేయగా 28, 29 మంగళ బుధవారాల్లో రెండు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం అమ్మవారిని ప్రతిష్ఠ చేసి అమ్మవారికి అంబిలి, భక్తులు టెంకాయలు కొట్టి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతులతో తమ మొక్కులను చెల్లించుకుంటారన్నారు. సాయంత్రం అమ్మవారికి కుంభ కూడు సమర్పిస్తారన్నారు. బుధవారం కేరళ బృందంచే సింగార మేళం, బాణ సంచి వేడుకలతో ఊరేగింపు ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దేవరాజులు, శంకర్, చైతన్య, అయ్యప్ప, శివ నాగరాజు, అర్చకులు ధర్మయ్య స్వామి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మురుగానపల్లి గంగమ్మ తల్లికి హారతినిస్తున్న ఆలయ ధర్మకర్త బాబు కమిటీ సభ్యులు

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

**- మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎస్సీవీ నాయుడు ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి, ఆంధ్రుల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యన్టి ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, టిడిపి నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కేక్ ను పంచి పెట్టి ఆనందోత్సాహంగా, పండుగలా జరుపుకున్నారు. ఈ జయంతి సందర్భంగా ఎస్సీవీ నాయుడు మాట్లాడుతూ మనమందరం ఈరోజు ఆ మహా నేత, దివంగత ముఖ్యమంత్రి, ఆంధ్రుల ఆరాధ్య దైవం అయిన యన్. టి. ఆర్ జయంతిని ఒక ఉత్సవంలాగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అలాగే యుగ పురుషుడు అయిన ఆయన, సినిమా రంగంలో అత్యున్నత స్థానానికి వెళ్లిన మహానుభావులు అని, ఆయన ద్వారా అటు సినిమా రంగంలో కూడా వేల కుటుంబాలకు జీవన భృతి లభించి, ఆర్థికంగా అభివృద్ధి చెందాయని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో పాటు పడ్డారని గుర్తు చేసారు. అనంతరం జోహార్ యన్. టి. ఆర్ అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు యస్.సి.వి దిలీప్ నాయుడు, యస్.సి.వి కిరణ్ నాయుడు, గురు దసరథన్, ముత్యాల పార్థసారధి, సత్రవాడ ప్రవీణ,ప్రకాష్ నాయుడు, ప్రసాద్ నాయుడు, బాలాజీ నాయుడు, భాస్కర్ నాయుడు, సురేష్ నాయుడు, నారాయణ యాదవ్,రఘు రామ్, సుదర్శన్ నాయుడు, హరి నాయుడు, దనంజయులు నాయుడు, వినయ్, జయరామి రెడ్డి, చిరంజీవులు నాయుడు, ఢిల్లీ ప్రతాప్, చందు, ముని రాజమ్మ, మోహన్ నాయుడు, కృష్ణమ నాయుడు, శివ, బాబు, కిషోర్, రిజ్వాన్, మాలిక్, తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జయంతి వేడుకలు శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు



## స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాలు పరిశీలించిన కలెక్టర్

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు- 2024 ఓట్ల లెక్కింపులో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ హాలు ఏర్పాట్లు ను పగడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ హాలు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా పార్లమెంటు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ హాలు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేయడం, ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఉండేలా చూడాలని తెలిపారు. అనంతరం సీసీటీవీ కెమెరాల ఈవిఎం లను పరిశీలించి భద్రత సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## మోడల్ కౌంటింగ్ కేంద్రం రెండవ రోజు తనిఖీ

**- పలు సూచనలు చేసిన కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**

**తిరుపతిక్రైమ్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు - 2024 ఓట్ల లెక్కింపునకు విధులు కేటాయించబడిన సిబ్బంది శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని కౌంటింగ్ పక్రియను సమర్ధవంతంగా పూర్తి చేసేలా కృషి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మోడల్ కౌంటింగ్ కేంద్రం నందు హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ద్వారా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎఆర్‌ఓలు, కౌంటింగ్ సూపర్‌వైజర్స్ అసిస్టెంట్‌లకు పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ పేపర్స్, ఈవీఎం ద్వారా ఓట్ల లెక్కింపుపై శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మోడల్ కౌంటింగ్ కేంద్రం నందు హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ద్వారా ఓట్ల లెక్కింపు విధానంపై మంగళ,బుధవారాల్లో అసెంబ్లీ, పార్లమెంటు, నియోజకవర్గాల వారిగా శిక్షణ ఇస్తున్నారన్నారు. మోడల్ కౌంటింగ్ కేంద్రం నందు శిక్షణ పొందుతున్న ఆర్వోలకు సీయు, ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్ ద్వారా కౌంటింగ్ చేసే విధానం గురించి తెలియజేస్తూ వారికి



సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సీరియస్‌గా తీసుకొని ఓట్ల లెక్కింపు పై అవగాహన పెంచుకోవడం వల్ల జూన్ 4 వ తేది ఎలాంటి సందేహాలకు తావు లేకుండా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ అధికారి రామ్మోహన్, సూళ్లూరుపేట రిటర్నింగ్ అధికారి చంద్రముని, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి సుశీల దేవి, ఆర్వోలు, కౌంటింగ్ సూపర్వైజర్స్, అసిస్టెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీసులు ముమ్మర తనిఖీలు

**- ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు.**
**- శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా స్పెషల్ పార్టీ**
**- పోలీసులతో జిల్లా వ్యాప్తంగా డీఎస్పీలు, సిఐలు, ఎస్సైల ఆధ్వర్యంలో క్షుణ్ణంగా తనిఖీలు**

**తిరుపతి క్రైమ్ మేజర్‌న్యూస్ :** కౌంటింగ్ నేపథ్యంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా సిఐలు, ఎస్ఐలు స్పెషల్ పార్టీ పోలీసులతో అన్ని చెక్పోస్టులు, ప్రధాన కూడలిల వద్ద ప్రత్యేక శ్రద్ధతో ముమ్మరంగా నాకాబంది, వాహనాల తనిఖీలు చేసి, జిల్లాలో అసాంఘిక శక్తులకు తావు లేదనే సందేశం ఇచ్చారు. సమస్యాత్మక ప్రాంతాలు, గ్రామాలలో పోలీస్ పికెట్లు, గ్రామసభలు, గ్రామ సందర్శనలు, రాత్రిపూట బస చేయుట, కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు, పోలీసు కవాతులు నిర్వహిస్తూ, కౌంటింగ్ సందర్భంగా ప్రజలు శాంతియుతంగా సంయమనం పాటించాలని తెలియజేస్తూ ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. ఎన్నికల సంబంధిత రౌడీషీటర్లు, పాత నేరస్తులు, ట్రబుల్ మాంగర్లు, అనుమానితులను పోలీస్ అధికారులు బైండోవర్ చేసి, కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో జిల్లాలోని డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు, సిఐఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.



## ఎంఎల్‌సీపీ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయండి

**- విధి నిర్వహణలో తగు జాగ్రత్తలు పాటించండి**
**- కమిషనర్ అదితి సింగ్**

**తిరుపతి మున్సిపాలిటీ, మేజర్‌న్యూస్:** మల్టీ లెవల్ కార్ పార్కింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని అన్నారావు కూడలి, యశోధనగర్, భవాని నగర్, తిలక్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండు, సుబ్బలక్ష్మి కూడలి, డి.ఆర్. మహల్, ఎయిర్ బైపాస్ రోడ్డు, రైతు బజార్, ఆర్.సి.రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. అక్కడక్కడ రోడ్లపైన, దుకాణాల వద్ద చెత్త ఉండడంతో అపరాధ రుసుము వసూలు చేయాలని హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్ ను ఆదేశించారు. మురుగు కాలువల్లో చెత్త తొలగించే వారు బూట్లు, చేతులకు గ్లౌజ్ లు వేసుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. రోడ్లపైనే, కాలువల్లో చెత్త వేయకుండా చూడాలన్నారు. ప్రజల్లో కూడా అవగాహన పెంచాలని అన్నారు. తమ ఇండ్ల వద్దకు వస్తున్న వాహనాల వారికి తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించి నగర శుభ్రతకు సహకరించాలని కమిషనర్ అదితి సింగ్ ప్రజలను కోరారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు. అనంతరం రైల్వే స్టేషన్ సమీపంలో నిర్మాణంలో ఉన్న మల్టీ లెవల్ కార్ పార్కింగ్ భవన నిర్మాణ పనులను కమిషనర్ అదితి సింగ్ పరిశీలించారు. ఏడు అంతస్తు ల్లో నిర్మిస్తున్న ఈ భవనంలో రెండు సినిమా హల్లు, రెండు షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఫుడ్‌కోర్టుతో పాటు 296 కార్లు పార్కింగ్ చేసేలా ఈ భవనం నిర్మిస్తున్నామని అధికారులు వివరించారు. పనులు ఆలస్యంగా జరుగుతోందని, ఇచ్చిన గడువు లోపు నిర్మాణపనులు పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డిఈ. రాజు, ఏఈకాం ప్రతినిధి బాలాజీ, తదితరులు ఉన్నారు.



## మెరుగైన సేవలే ట్రాయ్ లక్ష్యం : ట్రాయ్ కాగ్ సభ్యులు

**తిరుపతి మున్సిపాలిటీ, మేజర్‌న్యూస్:** వినియోగ దారులకు మెరుగైన సేవలు అందించడం ట్రాయ్ లక్ష్యం అని అందుకు నిరంతరాయంగా కృషి చేస్తుంది అని ట్రాయ్ కాగ్ సభ్యులు చిట్టిబాబు తెలిపారు. మంగళవారం స్థానిక సమావేశం హాల్లో గంగాధర నెల్లూరు కాగ్ సభ్యుల ఆధ్వర్యంలో టెలికం కంపెనీల వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాయ్ వినియోగదారుల సభ్యులు మాట్లాడుతూ ప్రపంచంలో టెలికాం కంపెనీ అత్యధికంగా కలిగివున్న దేశం చైనా, రెండవ స్థానంలో భారత్ అని తెలిపారు. మొబైల్ వినియోగదారులు టెలికాం సంస్థలనుండి ఉత్తమ సేవలు అందుకునేలా వినియోగదారుల సదస్సులు నిర్వహిస్తున్నారు. 2025 నాటికి ప్రతి ఒక్కరూ బ్రాడ్‌బ్యాండ్ కలిగి ఉండేలా దేశవ్యాప్తంగా 6 లక్షల విలేజెస్‌ల్లో ఇంటర్నెట్ వుండే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి సదస్సులు నిర్వహణ చేస్తూ వినియోగదారులకు సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు. అలానే వినియోగదారుల న్యూ ప్రోగ్రామ్స్ అనుసంధానం తదితర విషయాలపై అవాగాన కల్పించారు. ఒక నెట్‌వర్క్ నుండి మరో నెట్‌వర్క్‌లోకి మారేందుకు 24 హెూర్స్‌లోపు మొబైల్ పోర్ట్ చేయాలి అని తెలిపారు. అలాగే మై కాల్ యాప్, మీ స్పీడ్ యాప్ ద్వారా కూడా నిరంతరం సేవలు అందించడం జరుగుతుందన్నారు. సైబం ఫ్రాడ్స్ విషయంలో ఆన్‌లైన్ విషయాల్లో జాగర్తగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బందులైనా ఏర్పడినట్లయితే 1930 నంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదుల వెంటనే తెలియజేయాలని, అలాగే సంఛార్ సౌద్ అనే యాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఏపీఎం చిరంజీవి మాట్లాడుతూ మొబైల్ ద్వారా ఫైనాన్షియల్ ట్రన్స్‌ఫర్ చేస్తున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టెలిమార్కెటింగ్ కాల్స్ విషయమై అడ్డుకోవడానికి డు నట్ డిస్టర్బ్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ అధికారులు సివయ్య, రాజకుమార్ అలాగే రూరల్ యాక్షన్ సంస్థ ప్రోగ్రామ్స్ అనలిస్ట్ షాలిని, ట్రైనర్స్ చందు, సోనియా, సత్య, జాస్మిన్, మహిళ సమాఖ్య ప్రెసిడెంట్ రమేశ్వరి, వెలుగు సీసీలు, వినియోగదారులు 105 మంది మహిళలు, టీచర్ గంగాధరం, రెడ్డెమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు శిక్షణ

**- శ్రీకాళహస్తి ఎంఈఓ భువనేశ్వరి**



శిక్షణ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎంఈఓ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ుధ్యాహ్నం భోజనం పథకం కార్మికులకు శిక్షణ కార్యక్రమంను నేడు శ్రీకాళహస్తి పట్టణం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శ్రీకాళహస్తి ఎంఈఓలు భువనేశ్వరి, బాలయ్య అధ్యక్షతన మధ్యాహ్నం భోజనం కార్మికులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ భువనేశ్వరి, బాలయ్య, ఎండి ఎం జిల్లా కోఆర్డినేటర్ జయరాం నాయుడు, ఉపాధ్యాయులు హేమ్ కుమార్, రమేష్,ఎంఈఓ కార్యాలయ సిబ్బంది లలిత, మాధవయ్య, ప్రశాంత్, సి ఆర్ ఎంటిలు ముని మోహన్, ప్రదీప్ కుమార్, ధన శంకరయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక పూజలు



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగార మ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహి ళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమా ర్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ , ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు :** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమలు అన్నదానం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న వృద్ధాశ్రమంలో వృద్ధులకు పుత్తూరు చెందిన వెంకట్రామయ్య భార్య ఇందిర నాల్గవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు రాస్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం పండ్లు స్వీట్ చీరలు పంచ కండువా ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో జయచంద్ర, భీమారావు సాంబశివ వెంకీ ఉషారాణి లక్ష్మీపతి, చిన్న, గుర్రప్ప నాగరాజు, సోము, గోవిందరాజు, రమణా, లోక తదితరులు పాల్గొన్నారు.

## కూటమి గెలుపుతో రాష్ట్రానికి స్వర్ణయుగం



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయ దుందుభి మోగించడం ఖాయమని, అయిదేళ్లుగా అన్నీ రంగాలలో వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చంద్రబాబు హయాంలో మళ్ళీ స్వర్ణయుగం దిశగా అభివృద్ధి చెందడం తథ్యమని తొట్టంబేడు టీడీపీ మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు పేర్కొన్నారు. అధికార వైసీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా రాష్ట్రంలో కూటమి విజయ ప్రభంజనాన్ని, శ్రీకాళహస్తి నుండి బొజ్జల సుధీర్ రెడ్డి గెలుపును అడ్డుకోలేరన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో విజ్ఞతతో ఆలోచించి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. జూన్ 4న విడుదల కాబోయే ఫలితాల్లో టీడీపీ, జనసేన కూటమి 130 నుంచి 140 దాకా అసెంబ్లీ స్థానాలు, 20 నుంచి 23 దాకా పారమెంట స్థానాలు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.కుప్పం నుంచి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, మంగళగిరి నుంచి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అత్యధిక మెజారిటీతో గెలుపొందుతారని తెలిపారు.

## గ్రామ దేవత దేశమ్మకు పొంగళ్ళు



**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు మండలం నెల్లిపూడి గ్రామంలో మంగళవారం గ్రామ దేవత దేశమ్మ ఆలయం వద్ద గ్రామస్తులు పొంగళ్ళు పెట్టుకున్నారు.నెల్లిపూడి గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో సామూహికంగా పొంగళ్ళు పెట్టుకుని మొక్కులు తీర్చుకున్నారు.పూర్వికులు నుంచి గ్రామ దేవత దేశమ్మ తల్లి కి పొంగల్లు పెట్టు కోవడం ఆనవాయితీ గా వస్తుంది.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**- ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టీడీపీ బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు సత్తు మధుసూదన్ యాదవ్**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్ :** నంద మూరి తారక రామారావు101 జయంతి వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు సత్తు మధుసూదన్ యాదవ్ పూల మాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, తరతరాల వివక్షకు గురవుతున్న వర్గాల సాధికారత కోసం ఎన్టీ రామారావు యుద్ధ ప్రాతిపదిన ముందుకు సాగార న్నారు. అనుకున్నదే తడువుగా, ఆలోచన వచ్చిన వెంటనే చర్చించి , సమగ్ర విధానాన్ని ప్రతిపాదించి, రూపొం దించిన పేదలు అనుకూలమైన, అనువైన పథకాలను రూపు కల్పన చేశారన్నారు. జూన్ 4వ తేదీ తర్వాత మన ఆంధ్రప్రదేశ్లో ఎన్టీఆర్ రామరాజ్యం వస్తుందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమా ణ స్వీకారం చేస్తారని తెలుగు ప్రజలందరికీ మేలు జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం నంద మూరి తారక రామారావుకి భారతరత్న ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

**బైరాగి పట్టడం వద్ద:** స్థానిక బైరాగి పట్టడం వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ ఇంటి వద్ద మంగళవారం 101వ దివంగత ఎన్టీ రామారావు వర్ధంతిని టీటీడీ బోర్డు మాజీ సభ్యులు ఎన్టీఆర్ రాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికిపూలమాలేసి ఘనంగా ఎన్టీఆర్ జయంతిని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ, వార్డ్ అధ్యక్షులు రాము, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ఎన్టీఆర్ ఆసియా సాధన కోసం కలిసి పని చేద్దామని తెలియజేశారు. తిరుపతి నగరంలో మహిళ యూనివర్సిటీ, సిమ్స్, బర్డ్స్, తిరుమలలో అన్నదానం లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. అదేవిధంగా పేద ప్రజల కోసం రెండు రూపాయలు పథకం చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం ఒక సైనికులాగా నడుం బిగిద్దాం అన్నారు.

**కార్వేటినగరంలో...**

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** స్థానిక తెలుగుదేశం పార్టీ మండలం కార్యాలయంలో అంగరంగ వైభవంగా ఎన్టీఆర్ 101 జయంతి వేడు కలు నిర్వహించారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్యవర్గ కార్యదర్శి మాదిరా జనార్దన్ రాజు, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వరరాజు, నీది, దామోదరం, త్యాగరాజు, రవి యాదవ్, అన్నామలై, గోవిందు స్వామి చంగల్ రాయులు , సోమ శేఖర్, రుక్కుబాబు, చంద్రమౌళి, సందాని, జగన్నాథం, హేమంత్ రెడ్డి, లక్ష్మణ్ రాజు సురేష్, సుబ్బారెడ్డి జయచంద్ర యాదవ్, వెంకట కృష్ణ యాదవ్, కుమార్ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**తెలుగు వారి ఆరాధ్య దైవం ఎన్టీఆర్**

**- మాజీ మంత్రి అమర్**

**పలమనేరు, మేజర్ న్యూస్:** తెలుగువారి ఆత్మగౌరవం మరియు ఆరాధ్య దైవం ఎన్టీఆర్ అని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి కొనియా డారు. పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఆయన పూజలు చేసి నివాళులర్పించారు.ఈ



సందర్భంగా ఎన్టీఆర్ సేవలను ఆయన కొనియాడారు.సినీ రాజకీయ జీవితంలో ఆయనకు సాటి లేరని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**పెళ్లకూరులో**

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టీడీపి వ్యవస్థాపకులు, దివంగత నేత నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు మండలంలోని కొత్తూరు పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీడీపీ సీనియర్ నాయకులు పేరం మధు నాయుడు,నూతలపాటి ప్రసాద్ నాయుడు,దామెర ప్రసాద్ నాయుడు, తాళ్ల యుగంధర్, హరి నాయుడు, కెవి నాయుడు, మేకపిల్ల వెంకటేష్, కలపాటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఆంధ్రుల అభిమాని ఎన్టీఆర్: తెలుగుదేశం మహిళా నేత బొజ్జల బృందమ్మ**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడని టీడీపీ సీనియర్ నాయకురాలు బొజ్జలబృందమ్మ అన్నారు. శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు



బొజ్జలబృందమ్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

**పుత్తూరులో..**



**పుత్తూరు, మేజర్ న్యూస్ :** తెలుగు రాష్ట్రాల రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసి దేశ రాజకీయాల నవసకానికి నాంది పలికిన మేరు నగ శిఖరం యుగపురుషుడు నటసార్వభౌముడు, టిడిపి వ్యవస్థాపకుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగు ప్రజలకు చిరస్మరణీయుడని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పోతుగుంట విజయ్ బాబు కొనియాడారు.మంగళవారం ఎన్టీఆర్ 101వ జయంతిని పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల వద్దకు పాలన, మహిళలకు ఆస్తి హక్కు చట్టబద్ధం, 2 రూపాయలకు కిలో బియ్యం వంటి విప్లవాత్మక చర్యలతో సుసంపన్నమైన పరిపాలన చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి గెరటాల ధనపాల్, సూపర్ బజార్ చైర్మన్ చంద్రయాదవ్, టీడీపీ నాయకులు దాసరి విజయ్ చౌదరి, ప్రవీణ్ నాయుడు, జె.కె.మేఘనాథ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.





## ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు నమోదు



**పలమనేరు, మేజర్ న్యూస్:** మండలంలోని 0 నుండి 18 సంవత్సరముల వరకు ఉన్న ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు డోర్ టు డోర్ సర్వే ద్వారా నమోదు చేస్తారన్నారు. మండలంలోని సహిత ఉపాధ్యాయులు వి.మంగేశ్వరి,పి.మురళి, మే 2 నుండి డోర్ టు డోర్ సర్వే చేస్తున్నారని మండల విద్యాశాఖ అధికారులు పి. లీలా రాణి, సి. బాల సుందరం తెలిపారు. అలాగే సర్వే కి ప్రత్యేక అవసరాలు గల పిల్లల యొక్క తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించి విజయవంతం చేయాలనికోరారు. ప్రభుత్వ పాఠశాలలో వారిని నమోదు చేయడం ద్వారా ప్రభుత్వము నుండి వచ్చే ఉచిత సదుపాయాల ( వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు ఉపకరణాలు) పొందవలసిందిగా తెలిపారు. ఇప్పటివరకు మండలంలోని వివిధ ప్రాంతాల నుండి 10 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించారు. రోజువారి రిపోర్ట్ ను జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ ప్రభాకర్ వర్మకి పంపుతారు. మండలంలోని 0 -18 సంవత్సరాలు వరకు గల ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉంటే ఈ క్రింది నెంబర్లకు కాల్ చేయవలసిందిగా 9885377508. 9866638308.కోరారు.

## పూజలు నిర్వహించిన పోలేరమ్మ ఆలయ చైర్మన్ గంగవల్లి సిద్దయ్య.



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** నాయుడుపేట లోని పోలేరమ్మ జాతర సందర్భంగా పోలేరమ్మ ఆలయంలో పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి అవ్వాలని, మరియు సూళ్ళూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మూడవసారి గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించి 2024లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పడాలని అమ్మవారిని కోరుకున్నట్లు సిద్దయ్య తెలిపారు. పోలేరమ్మ ఆలయ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య పూజలు నిర్వహించిన అనంతరం ఆయన భక్తులకు అంబళ్లు పంచి అమ్మవారపు ఉభయకర్తగా పూజలు చేశారు.

## దివంగత ఎన్టీఆర్‌తో తీపి జ్ఞాపకాలు

### - వేసిపి నేత చేవూరు



**గూడూరు, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుతో తీపి జ్ఞాపకాలను వైసిపి సీనియర్ నేత (మాజి తెలుగుదేశం) చేవూరు విజయ్‌మోహన్‌రెడ్డి జ్ఞప్తికి తెచ్చుకున్నారు. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా వైసిపి నేత చేవూరు పాత జ్ఞపకాలను వెల్లడించడం విశేషం. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సమయంలో చేవూరు విజయమోహన్‌రెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించారు. అప్పట్లో పార్టీలో నూతనోత్సాహంతో పని చేయడంతో ఎన్టీఆర్ ప్రోత్సహించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా మొదటి మండల పరిషత్ ఎన్నికల్లో గూడూరు మండలం నుంచి పోటీ చేయగా ప్రచారంలో ఎన్టీఆర్ పాల్గొనడం తనకు కలిగిన అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ ఎన్నికల్లో విజయం సాధించి మొదటి మండల పరిషత్ అధ్యక్షుడిగా పని చేసినట్లు గుర్తు చేసుకున్నారు. దివంగత ఎన్టీఆర్ ఎందిరికో రాజకీయ బిక్ష పెట్టారని తెలియచేశారు.

## శివానంద ఆశ్రమంలో ఉచిత యోగా శిక్షణ



**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండల పరిధిలోని గుత్తావారిపాళెం వద్ద ఉన్న శివానంద ఆశ్రమం వద్ద ఉచిత యోగ శిక్షణ అందిస్తున్నారు. ఆశ్రమం నిర్వాహకులు ఈ ప్రాంతంలోని చిన్నారులు, పెద్దలకు వేసవిలో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా యోగతో కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. ఆశ్రమం పరిధిలోని గ్రామాల చిన్నారులకు (విద్యార్ధులు) ఉచితంగా అందిస్తున్న నిర్వాహకులు నామమాత్రపు నగదుతో పెద్దకలు కూడ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## రైల్వే ప్లాట్ ఫామ్ పై గుర్తు తెలియని వ్యక్తి మృతి



**సూళ్లూరుపేట మేజర్ న్యూస్:** పట్టణంలోని రైల్వే స్టేషన్ నందు మంగళవారం మధ్యాహ్నం రెండు నలభై ఐదు గంటల సమయంలో సూళ్లూరుపేట రైల్వే స్టేషన్ ప్లాట్ ఫాం నెంబర్ 1 నందు సుమారు 65 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తు తెలియని మగ వ్యక్తి, రైల్వే ప్రైవేట్ క్యాంటీన్ పక్కన చనిపోయి ఉన్నాడు. సూళ్లూరుపేట రైల్వే డాక్టర్ వచ్చి పరిశీలించి చనిపోయినట్లుగా నిర్ధారించినారు. మృతుడు వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతుడు లైట్ బ్లూ ఆఫ్ హాండ్స్ షర్టు, నీలం రంగు పెద్ద గళ్ళ లుంగీ, నేవీ బ్లూ ఫుల్ బన్నీను ధరించి ఉన్నాడు. మృతుడు తలపై తెల్లని జుట్టు ఉన్నది. ఇన్చార్జి ఎస్ఐ అయిన కె కొండప్ప నాయుడు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చ్రికి తరలించారు. ఆచూకీ తెలిసినవారు సూళ్లూరుపేట జిఆర్పిఓపి సమాచారం అందించవలసినదిగా కోరుతున్నారు.



హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ నందు నివాళులు అర్పిస్తున్న చిత్తూరు టిడిపి ఎంపీ అభ్యర్థి దగ్గుమల్ల ప్రసాదరావు.

ఎన్టీ రామారావు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న తెలుగుదేశం నాయకులు



# ఘనంగా నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** నటసార్వభౌముడు, మాజీ ముఖ్య మంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామా రావు నూట ఒకటవ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సిఆర్ రాజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఆర్ రాజన్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు నెలకొల్పిన తెలుగుదేశం పార్టీ బీసీలకు వెన్ను దన్నుగా ఉంటూ సామాజికంగా, రాజకీయంగా బీసీలకు ప్రత్యేక గుర్తింపును తెచ్చి పెట్టిందని, మహిళలకు ఆస్తి హక్కుతో పాటు, రాజకీయ, సామాజిక అవకాశాలు కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చంద్ర ప్రకాష్, చిత్తూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి తనయుడు దగ్గుమల్ల రాధేయ్, మాజీ మేయర్ కటారి హేమలత సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, జిల్లా పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి జయ చంద్ర నాయుడు, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు హిమగిరి నాయుడు, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి, సీఎం విజయ, రాణమ్మ, రాజశేఖర్ బాబు, జాఫర్, వరలక్ష్మి, విజయ్ కుమార్, ధరణి పతి, త్యాగరాజన్, అశోకన్ కార్యకర్తలు నాయకులు మహిళలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్**
**- చిత్తూరు టిడిపి ఎంపీ అభ్యర్థి ప్రసాద రావు**

తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి, తెలుగు రాష్ట్రాల రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసి, దేశ రాజకీయాల నవశకానికి నాంది పలికిన మేరు నగశికరం, యుగ పురుషుడు నటసార్వభౌముడు, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు ఎన్ డి ఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు. తారక రాముడి 101వ జయంతి నేపథ్యంలో దగ్గుమళ్ళ ప్రసాదరావు హైదరాబాదులోని ఎన్టీఆర్ ఘాట్లో ఆ మహనీయునికి పుష్పాలు సమర్పించి, ఘన నివాళులర్పించారు. నటసార్వభౌముని సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతని దృష్టిలో ఉంచుకొని, సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసిన నిజమైన ప్రజా సేవకులు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. బడుగుల జీవితాల్లో వెలుగులు నింపడానికి అహర్నిశలు కృషిచేసిన నిస్వార్థ సేవకులు ఎన్టీఆర్ అన్నారు.ఆయన అడుగుజాడల్లో నడవడమే.. పేదరికం లేని సమాజం ఆవిష్కృతం కావడానికి ఏకైక మార్గం అని కర్తవ్య బోధ చేశారు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

**ఎన్టీఆర్ చిరస్మరణీయుడు-టీడీపీ**

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిరస్మరణీయుడని తెలుగు తమ్ముళ్లు కొనియాడారు. మంగళవారం ఎన్టీఆర్ 101 వ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన వెదురుకుప్పంలో కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లు మాట్లాడుతూ ఎన్టీ రామారావు రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించి మార్గదర్శకులు అయ్యారని అన్నారు. కార్యక్రమంలో వెదురుకుప్పం మండల పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, జీడీ నెల్లూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ సోదరుడు నిధి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి, ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, గంట వారి పల్లి సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు బాబు నాయుడు, మొగులయ్య, వరప్రసాద్, రవి, చిన్నబ్బా, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఆర్ పురంలో...**

**ఎస్ఆర్‌పురం మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలంలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీ రామారావు 101వ జయంతి వేడుకలను మంగళవారం ఎస్ఆర్ పురం మండల తెలుగుదేశం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఎన్టీఆర్ అమరహే అని నినాదాలు చేశారు అనంతరం కొత్తపల్లి మిట్ట టిడిపి నాయకుడు సూరి రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు బాలాజీ నాయుడు తదితరులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలాజీ నాయుడు, గుండయ్య, కుప్పయ్య, నిరంజన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, వెంకటరమణ,భాస్కర్ నాయుడు, సిద్దయ్య శెట్టి, హేమాద్రి యాదవ్,, చంద్ర రెడ్డి, కే యం రవి, దేవరాజు నాయుడు, జలంధర్ నాయుడు, మండలంలోని అన్ని పంచాయతీల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**గూడూరులో ఎన్టీఆర్ జయంతి**



**గూడూరు, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీశ్రేణులు ఉత్సాహంగా జరుపుకున్నారు. మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పాశిం సునీల్ కుమార్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. పాశిం మాట్లాడుతూ ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా అభివర్ణించారు. కొందరికే పరిమితం అయిన రాజకీయాలను కింద స్థాయి వరకు తీసుకుని వచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాశిం తోపాటు పట్టణ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు, నాయకులు వెంకటేశ్వరరాజు , చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు రెడ్డి, శ్రావణి, లీలావతి, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో సైతం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**పుత్తూరులో వైభవంగా ఎన్టీఆర్ జయంతి**

**పుత్తూరు, మేజర్ న్యూస్ (పిచ్చాటూరు):** అంగ రంగ వైభవంగా ఆంధ్రుల ఆరాధ్య దైవమైన అన్న ఎన్టీఆర్ జయంతిని మంగళవారం పిచ్చాటూరు టిడిపి పార్టీ కార్యాలయం నందు ఆనందోత్సవాలతో నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే కూటమి టిడిపి అభ్యర్థి అయిన కోనేటి ఆదిమూలం అన్న బర్త్ డే కేక్ ను కట్ చేసి న అనంతరం ఆయన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే రాజకీయ చైతన్యం తీసుకొచ్చి ఆంధ్రులకు ఢిల్లీలో ప్రత్యేక స్థానం కల్పించిన ఏకైక మీరు నగర ధీరుడు ఎన్టీఆర్ అని అభివర్ణించారు. సంక్షేమ పథకాలు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రెండు రూపాయలు కిలో బియ్యం తోనే ప్రారంభమైందన్నారు కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుమలరెడ్డి, ఇళంగోవన్ రెడ్డి, సతీష్ నాయుడు, పద్మనాభ రాజు, బాలరాజు, రామచంద్ర రాజు, సుమాంజలి, పద్దు రాజు, రవి, ప్రకాష్ నాయుడు, రవి నాయుడు, వాసు, భక్త రెడ్డి, చిన్న, తదితరులు పాల్గొన్నారు ఫోటో పిచ్చా టూర్ లో జరిగిన ఎన్టీఆర్ జయంతిలో ఎమ్మెల్యే ఆదిమూలం తదితరులు పాల్గొన్నారు.





వెదురుకుప్పంలో కేక్ కట్ చేస్తున్న తెలుగు తమ్ముళ్ళు, పుత్తూరులో అన్నదానం, ఎస్ఆర్‌పురంలో కేక్ కట్ చేస్తున్న తెలుగు తమ్ముళ్ళు,

# ప్రత్యేకాలంకరణలో గంగమ్మ దర్శనం

**పొంగళ్లు, వేయి కల్లు దుత్తలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చల్లంగా చూడు... గంగమ్మ తల్లీ అంటూ భక్తజనం మంగళవారం తాతయ్య గుంట గంగమ్మకు పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించి ప్రణమిల్లి ప్రార్థించారు. తిరుపతి గంగజాతర తర్వాత ఐదు మంగళవరాలు గంగమ్మకు భక్తులు మరుపొంగళ్లతో మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ. ఇందులో భాగంగా తర్వాత వచ్చిన తొలి మంగళవారం కావడంతో వేకువ జాము నుంచే భక్తులు కుటుంబ సభ్యులతో కలిసి ఆల యానికి చేరుకుని పొంగళ్లు పెట్టడం ఆరంభించారు. పొంగళ్లు వైవిధ్యంగా అమ్మవారికి సమర్పించి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల రద్దీతో శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయం కిటకిటలాడింది. మంగళవారం కావడంతో ఆల యంలో అమ్మవారు మూలవిరాట్టు విగ్రహానికి అభిషేకం చేశారు. అనంతరం నారికేలములతో అమ్మవారిని సర్వా ంగ సుందరంగా ప్రత్యేక అలంకరణలో కొలువు తీర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. జాతరలో వేషాల మొక్కులు చెల్లించని భక్తులు మంగళవారం వివిధ వేషాలు



ధరించి చిన్నా పెద్ద తేడా లేకుండా భక్తులు భక్తి శ్రద్ధలతో గంగవేషాలు ధరించి ఆలయప్రదక్షిణ చేసి అమ్మవారి పాదాల వద్ద ప్రణమరిల్లి మొక్కులు చెల్లించారు. మరి కొందరు భక్తులు వేయికళ్ల దుత్తలు నెత్తిన పెట్టుకొని ఆలయ ప్రదక్షిణచేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆల యానికి విచ్చేసి భక్తులకు ఆలయ ఈవో కె.మమత అమ్మ వారి దర్శనం చేయించి ప్రసాదాలు వితరణ చేశారు.

**వేషాలతో రంగస్థలి గంగమ్మకు మొక్కులు..** తాతయ్య గుంట గంగమ్మ మరుపొంగళ్ల సందర్భంగా తొలి మంగళ వారం రాయలసీమ రంగస్థలి కళాకారులు వివిధ వేషాలు ధరించి అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ జాతర తర్వాత వచ్చే ఐదు మంగళవారాలు గంగమ్మ తల్లి కి మరుపొంగళ్ల నివేదనతో భక్తులు మొక్కులు గెల్లించు కుంటారన్నారు. ఇందులో భాగంగా రంగస్థలి ఆధ్వర్యం లో ఐదువారాల పాటు కళాకారులు వివిధ పౌరాణిక వేషా లు ధరించి గంగమ్మకు మొక్కులు తీర్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రంగస్థలి కార్యదర్శి కే.ఎన్.రాజా, కళా కారులు బ్రహ్మానందరెడ్డి, రాజశేఖర్రెడ్డి, కృష్ణమూర్తి, పొన్నాల కేవ కన్నా పద్మనాభం, వేణుగోపాల్, బెంగారెడ్డి, కోదండపాణి, గంగయ్య, వెంకటేష్, పాల్గొన్నారు.















# జిల్లాలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**అసాంఘిక శక్తులకు హెచ్చరికలు జారీ**

**కౌంటింగ్ దృష్ట్యా జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాలు**

**తిరుపతి సబ్ డివిజన్ పోలీసులు**

**సమస్యాత్మక గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ**



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఎన్నికల కౌంటింగ్ సమీపి స్తున్న నేపథ్యంలో శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తుగా నిలువరించాలనే ముఖ్య ఉద్దేశంతో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు తిరుపతి సబ్ డివిజన్, తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్దకాపు లేఅవుట్, తాతయ్యగుంట, కొర్లగుంట, తుడా ఆఫీస్, అశోక్ నగర్, భవాని నగర్, రైల్వే కాలనీ, సుంద రయ్య కాలనీ, స్కావెంజర్స్ కాలనీ, అబ్బన్న కాలనీ తదితర ప్రాంతాలలో డిఎస్పి రవి మనోహర ఆచారి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. స్థానికులతో సమావేశమై జూన్ 4వరకు ఎలక్షన్ కోడ్‌తో పాటు 144 సెక్షన్ అమలు లో ఉంటుందని, చట్టాన్ని అతిక్రమి స్తే క్రిమినల్ కేసులు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజ లందరూ సంయమనం పాటిస్తూ, పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఈస్ట్ సీఐ మహేశ్వర్ రెడ్డి, ఎస్ఐ లు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సిఐ ఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.



## వేణుగోపాల స్వామి ఆలయంలో
# బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత వేణు గోపాల స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి, శుద్ధి తోమాల సేవ, కొలువు పంచాంగ శ్రవణం, అర్చన మొదటి గంట, ఆంజనేయ స్వామికి స్థాపన మంజునం, రెండవ గంట సర్వదర్శన సర్వదర్శనం, ఉత్సవాలకు సైన్యాధిపతి ఉత్సవ సమర్పణ, శుద్ధి తోమాల సర్వదర్శనం రాత్రి కి మచ్చ గ్రహణం సైన్యాధిపతి వాహనం తిరువీధి ఉత్సవం అంకురార్పణ యోగశాల వైవిధ్య కార్యక్రమాలు నిర్వహించి, ఉత్సవమూర్తులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పలికి మట్టితో బొమ్మలు తయారుచేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం, శుద్ధి ఏకాంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ పార్థసారథి, సూపరిండెంట్ సోమశేఖర్, ఆలయ అధికారి సురేష్ బాబు, షరాబు రమేష్ కుమార్, ప్రధాన అర్చకులు దాశరధి, గోపాల చార్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య

నేటి దినపత్రిక సూర్యలో జర్నలిజంలో ఆసక్తి కలవారు తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి నాయుడుపేట, దొరవారి సత్రం, సూళ్లూరుపేట, ఓజిలి. వెంకటగిరి నియోజక వర్గం నుండి బాలాయపల్లికి ఇంచార్జ్‌లు కావలెను. మరిన్ని వివరాల కొరకు కింద కనబరచిన వారిని సంప్రదించగలరు.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116





## శ్రీవారిని దర్శించుకున్న మేయర్ డాక్టర్ శిరీష దంపతులు

**తిరుపతి మున్సిపాలిటీ మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని మంగళవారం ఉదయం అష్టదళ పాద పద్మారాధన సేవ దర్శన సమయం లో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష దంపతులు వైష్ణవి హాస్పిటల్ అధినేత డాక్టర్ మునిశేఖర్ కుటుంబ సభ్యులతో శ్రీవారిని దర్శించుకున్నారు.

## తాతయ్య గుంట గంగమ్మను దర్శించుకున్న మేయర్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జాతర తర్వాత వచ్చే మొదటి మంగళవారం (నారికేళం) కొబ్బరి కాయల తో ప్రత్యేక అలంకరణలో శ్రీతాతయ్యగుంట గంగమ్మ ను తాతయ్య గుంట గంగమ్మను మేయర్ డాక్టర్ శిరీష దర్శించుకున్నారు.

## కౌంటింగ్ రోజు అలజడి సృష్టిస్తే కఠిన చర్యలు

**– ఎస్ఆర్ పురం ఎస్సై రాజకుల్లయప్ప**



**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ రోజు గ్రామాలలో అలజడి సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్ఆర్ పురం ఎస్సై రాజకుల్లాయప్ప అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండలంలో సమస్యాత్మక ప్రాంతాలైన పుల్లూరు, కొత్తపల్లి మిట్ట గ్రామాలలో ప్రతిరోజు గస్తీ నిర్వహిస్తున్నామని కౌంటింగ్ రోజున పోలీస్ సిబ్బంది మూడు బృందాలుగా ఏర్పాటు చేసి ఎన్ ఆర్ పురం, ముద్దికుప్పం కొత్తపల్లి మిట్ట రూట్ లో మొబైల్ వాహనాల ద్వారా గస్తీ నిర్వహిస్తామన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రింక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేస్తామన్నారు పల్లెల్లో ప్రశాంత వాతావరణంలో ఉండాలని ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు లోని శాఖా గ్రంథాలయంలో ఈనెల 15వ తేదీ నుండి సమ్మర్ క్యాంప్ ప్రారంభమైందని ఈ క్యాంపు ను సద్వినియోగం చేసుకోండి అని గ్రంథాలయ అధికారి మీనా కుమారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుండి 11:30 గంటల వరకు జరిగే క్యాంపులో పిల్లలచే కథలు చదివించడం, కథలు చెప్పించడం, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, ఆర్ట్స్, క్రాఫ్స్ ఆక్టివిటీస్, ఆటలు ఆడించడం, పాటలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## నాడు నేడు ఫేస్-2 పై సమావేశం

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు మండల విద్యాశాఖ కార్యాలయము నందు నాడు నేడు ఫేస్–2 ప్రధానోపాధ్యాయులకు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, సి ఆర్ ఎం టి లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు మండల విద్యాశాఖ అధికారులు తిరుమల రాజు, బాలసుబ్రమణ్యం హాజరై పాఠశాల స్థాయిలో నాడు నేడు పెండింగ్ వర్కులు గురించి చర్చించారు. పాఠశాలలు రివోపెనింగ్ నాటికి విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో మేజర్ అండ్ మైనర్ రిపేరు, ఎలక్ట్రిఫికేషన్, టాయిలెట్ విత్ రన్నింగ్ వాటర్, త్రాగునీరు వంటశాల, పాఠశాల ప్రారంభం నాటికి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఉండాలని తెలిపారు. అదేవిధంగా పాఠశాల లో వంట చేసే వర్కర్లకి 30 వ తేది గురువారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఎగువ కనకం పాలెం నందు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమంనకు ప్రతి పాఠశాల నుండి ఒక్కోవంట మనిషి హాజరు అయ్యేట్లు హెచ్ ఎం భాధ్యత వహించాలని తెలిపారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరూ ఎన్రోల్మెంట్ పెంచుకొనుటకు కృషి చేయాలని సూచించారు. విద్యా కానుక కిట్లు పాఠశాల పున ప్రారంభం నాటికి విద్యార్థులందరికీ అందే విధముగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు..

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుపతి కో–ఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ భువన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తన అపూర్వ నటనతో అనేక పౌరాణిక జానపద సినిమాలలో నటించి తెలుగు సినిమా కీర్తిని జాతీయస్థాయిలో వెలుగెత్తి చాటి విశ్వౌఖ్యాత నటసార్వభౌమముడిగా పేరుపొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, మహేష్, మనోజ్, చిన్నా, అదెప్ప, రమణమ్మ, అను పాల్గొన్నారు.





# ఎన్టీఆర్‌కు ఎన్టీఆర్ రాజు నివాళి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు కి ఎన్టీఆర్ రాజు ఘన నివాళులర్పించారు. బైరాగి పట్టెడ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ నివాసంలో, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు ఎన్టీఆర్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ, కార్పొరేటర్ ఆర్సి. మునికృష్ణ, వార్డ్ అధ్యక్షులు రాము, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం కలిసి పని చేద్దామన్నారు. పేదల సంక్షేమం కోసం అభివృద్ధి చేసిన ఎన్టీఆర్ మనందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. స్వార్థ ప్రజాసేవ స్ఫూర్తితో ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ అటు సినీ రంగంలో రాజకీయ రంగంలో ఎనలేని సేవలు చేసి వ్యక్తి అని గుర్తు చేశారు. తిరుపతి నగరంలో మహిళ యూనివర్సిటీ, సిమ్స్, బర్డ్స్, తిరుమలలో అన్నదానం లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాలను చంద్రబాబు ద్వారా కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ తన అపూర్వ నటనతో అనేక పౌరాణిక జానపద సినిమాలలో నటించి తెలుగు సినిమా కీర్తిని జాతీయస్థాయిలో వెలుగెత్తి చాటి విశ్వౌఖ్యాత నటసార్వభౌమముడిగా పేరుపొందారని కొనియాడారు. అటు తరువాత రాజకీయ రంగ ప్రవేశం చేసి పేదల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి తిరుమల అధ్యక్షులు రాజు యాదవ్, యశ్వంత్ రెడ్డి, యశోద, ఎన్టీఆర్ అభిమానులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎన్టీఆర్ రాజు, సుగుణమ్మ, నరసింహ యాదవ్, ఆర్ సి మునికృష్ణ పాల్గొన్నారు.

## తిరుపతి స్థానాన్ని కోల్పోయాం కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కమ్యూనిస్టులకు అవకాశం




ఇవ్వడంతో తిరుపతిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే స్థానాన్ని కోల్పోతున్నామని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ చింతామోహన్ తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కమ్యూనిస్టులంటే తనకు చాలా ఇష్టమని, అయితే ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీటు కంకికొడవలికి కట్టబెట్టడంతో నష్టపోతున్నామన్నారు. ప్రజల ఆదరణతో తిరుపతి ఎంపీ సీటు గెలవపోతున్నామన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే మెజారిటీ చెప్పలేమన్నారు. ఇక రాష్ట్ర రాజధానిగా తిరుపతిని చేయాలని తాను డిమాండ్ చేసిన విషయం తెలిసిందేనన్నారు. దీంతో తనకు కాంగ్రెస్ తిరుపతి ఎంపీ సీటు తనకు రానీకుండా కొంత మంది అడ్డుపడ్డారన్నారు. తిరుపతి ప్రజలకు ప్రతి మంగళవారం ఉచితంగా శ్రీవారి దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు యార్లపల్లి గోపి, షేక్ జావిద్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు మంగళవారం దొడ్ల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. దొడ్ల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని, చంద్రగిరిలో పులివర్తి నాని ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీకి ఎమ్మెల్యే లేకుండా చంద్రగిరి అభివృద్ధిలో పూర్తిగా వెనకబడిందని, చంద్రగిరి అభివృద్ధి నాని తోనే సాధ్యమని దొడ్ల కరుణాకర్ రెడ్డి చెప్పారు ఈ కార్యక్రమంలో సీనియర్ రైతు నాయకులు బి కృష్ణారెడ్డి టిడిపి నాయకులు రాధ రాయల్, చంగల్ రమానాయుడు, సిద్ధారెడ్డి భాస్కర్ రెడ్డి, శ్రీను, సుబ్రహ్మణ్యం రాయల్, శ్రీనివాసులు రాయల్, నవీన్, కృష్ణ, చెంచు, శేఖర్ పాల్గొన్నారు.



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దొడ్ల కరుణాకర్ రెడ్డి, టిడిపి నాయకులు

# తిరుపతి రూరల్‌లో వేడుకగా గంగమ్మ జాతర

**- సారె సమర్పించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్ :** రూరల్ మండలంలో గంగమ్మ జాతర వేడుకలు అత్యంత వేడుకగా సాగాయి. ప్రజలు భక్తి శ్రద్ధలతో గంగమ్మ తల్లిని పూజించారు. పొంగళ్ళు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గంగమ్మకు సారె సమర్పించారు. జాతర సందర్భంగా తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి సారె సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. పాత కాల్వ, పేరూరు, వేంకటపతి నగర్, తుమ్మల గుంట గ్రామాలలో గంగమ్మకు సారె అందజేశారు. ఆయా గ్రామాలకు చేరుకున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి గ్రామస్థుల నుంచి ఘనంగా స్వాగతం లభించింది. మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ సారెను అత్యంత భక్తి శ్రద్ధలతో తలపై పెట్టుకొన్నారు. అనంతరం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సారె ఊరేగింపుతో గంగమ్మ ఆలయం వద్దకు చేరుకొన్నారు. ఆలయ అర్చకులకు సారె అందజేశారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. గ్రామాలు సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలు సుభిక్షంగా జీవితాన్ని గడిపేలా ఆశీర్వదించాలని గంగమ్మను ప్రార్థించారు.



### శ్రీవారి సేవలో
# ఏపీ డిప్యూటీ స్పీకర్ వీరభద్ర స్వామి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఏపీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.... ఆలయ అధికారులు స్వామి వారి



తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. దర్శనానంతరం ఆలయం వెలుపల ఏపీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పార్టీకి 175/175 సీట్లు రావడం ఖాయమన్నారు. ఈవీఎం ట్యాంపరింగ్ అనేది టీడీపీ అభూత కల్పితం మాత్రమేనని స్పష్టం చేశారు. 2019లో అధికారంలో ఉన్న చంద్రబాబు ఎందుకు ఈవీఎం ట్యాంపరింగ్ చేయ లేక పోయాడా అని ప్రశ్నించారు. గెలిస్తే ప్రజల మద్దతు ఓడితే ఈవీఎం ట్యాంపరింగ్ అంటూ చంద్రబాబు మాయ మాటలు మాట్లాడుతారని అన్నారు. ప్రజా మద్దతు ఉన్నట్లు కేవలం టీడీపీ భ్రమ కల్పించే ప్రయత్నం చేసిందన్నారు. అనేక ప్రాంతాల్లో ఈవీఎంలను ధ్వంసం చేయడం జరిగిందని ఒక ప్లాన్ ప్రకారం వైసీపీ నాయకులను ఇరికించడానికి టీడీపీ చేసిన కుట్ర అని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ చేసిన దౌర్జన్యాలు ప్రజలు గమనించారని అన్నారు. ఎలాగో ఓడిపోతున్నాం కబ్బటి దౌర్జన్యాలు చేయండి అని చంద్రబాబు పార్టీ క్యాడర్ కు ఆదేశాలు ఇచ్చారని విమర్శలు చేశారు. మహిళా ఓటింగ్ అధికంగా ఉండటం వల్ల చంద్రబాబుకు భయం., జగన్ కు ధైర్యం వచ్చిందని తెలిపారు.

# శ్రీవారి సేవలో వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్

**తిరుమల, మేజర్‌న్యూస్:** వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యుల తో కలసి స్వామి వారి పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా.... ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ మీడియాతో మాట్లాడుతూ వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయంటే మళ్లీ సీఎంగా జగన్ రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలి పారు. అశాంతి కిషోర్ గాడి మాటలకు., మంత్రాలకు చింతకాయలు రాలవన్నారు. ఓ పార్టీలో చేరి సక్సెస్ అవ్వాలని అనుకున్న ప్రశాంత్ కిషోర్ భవితవ్యం శకునం పలికిన బల్లి కుడితిలో పడ్డట్టు మారిందని ఎద్దేవా చేశారు. ప్రశాంత్ కిశోర్ మాటలు నమ్మి టీడీపీ నాయకులు కోట్లలో బెట్టింగ్ చేస్తున్నారని గెలవబోయేది వైసీపీ ప్రభుత్వమేనని చెప్పారు. 2019లో వచ్చిన ఫలితాలే మళ్లీ పునరావృతం కానున్నాయన్నారు. ఎన్నికలు సజావుగా సాగాయన్న ఆయన ఎన్నికల ప్రక్రియకు వైసీపీ ఎక్కడ విఘాతం కలిగించలేదన్నారు. టీడీపీ దొంగ ఓట్లు వేస్తున్నారనే ఉద్దేశంతో వైసీపీ



అడ్డుకొనే ప్రయత్నం చేసిందే తప్ప శాంతి భద్రతలకు విఘాతం కలిగించలేదని తెలిపారు. మా నాయకుడు గెలిచే సీట్లతో పాటుగా ప్రమాణస్వీకారానికి డేట్, టైం ఫిక్స్ చేశారని అన్నారు. ప్రజలను మభ్యపెట్టే చంద్ర బాబుకు అలా చెప్పే ధైర్యం లేదన్నారు. అసెంబ్లీలో 151కి పైగా., పార్లమెంట్ లో 22కు పైగా సీట్లు వైసీపీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేసారు. పెట్టుకున్న ముహూర్తంలో ప్రమాణస్వీకారం సీఎం జగన్ చేయడం ఖాయమని స్పష్టం చేశారు.

# మరమ్మతులకు నోచుకోని ట్రాన్స్ పార్మర్లు

- రైతుల ఆవేదనను పెడచెవిన పెడుతున్న విద్యుత్ శాఖ అధికారులు
- నూతన ట్రాన్స్ఫార్మర్ల కొరత ఉందని చెబుతున్న విద్యుత్ సిబ్బంది

నీరు అందక ఎండిపోతున్న పంటలు... అయోమయంలో రైతన్నలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న ట్రాన్స్ఫార్మర్లను మరమ్మత్తు చేయవలసిందిగా రైతులు అనేకమార్లు విద్యుత్ సిబ్బందికి ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యం వహిస్తున్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో



ఇటీవల కురిసినవర్షాలు, భీకర గాలులు కారణంగా దెబ్బతిన్న ట్రాన్స్ఫార్మర్లను మరమ్మతు చేయాలని, లేనియెడల వాటి స్థానంలో నూతన ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ సిబ్బందికి రైతులు పలుమార్లు ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఈ కారణంగా చిత్తూరు జిల్లాల ప్రధాన పంటలుగా ఉన్న మామిడి, వరి, పచ్చిమిర్చి, అరటి, చీని, నిమ్మ , హార్టికల్చర్ లాంటి పంటలకి సకాలంలో నీళ్లు అందించలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కావున సంబంధిత శాఖ ఉన్నతాధికారు లు స్పందించి రైతులకు న్యాయం చేయగలరని కోరారు. ఈ సమా వేశంలో పూతలపట్టు నియోజక వర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ధరణి ప్రకాష్, జిల్లా రైతు కార్యదర్శి జైపాల్, మండల ఎస్సీసెల్ కార్య దర్శి భరత్‌కుమార్ పాల్గొన్నారు.